జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం, మే 1 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందిన స్పెషల్ కలెక్టర్ నటరాజ్

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి







# పకడ్బందీగా నీట్ పరీక్ష నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మే 4 న నీట్ యుజి-2025 ప్రవేశ పరీక్ష
- నీట్ ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి
- నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను తప్పకుండా పాటించాలి

నల్గొండ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 4న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్)అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై బుధవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలన్నారు. నీట్ - 2025 ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, జిల్లాలో 2048 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్ష రాయనున్నారని, ఇందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రంలో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నాలుగు పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ

## కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమ పథకాలు

- కష్టపడి పని చేసే కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తాం
- మక్తల్ ఎమ్మెల్యే, జిల్లా పరిశీలకులు వాకటి శ్రీహరి ముదిరాజ్
- పార్టీ కోసం పనిచేసే వారికే ఛాన్స్
- ఎమ్మెల్సీ శంకర్ నాయక్



నల్గొండ ఏప్రిల్ 30( : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేద ప్రజల సంక్షేమం, ప్రజల అవసరాలను గుర్తించి ముందుకెళ్తుందని మక్తల్ ఎమ్మెల్యే, జిల్లా పరిశీలకులు వాకటి శ్రీహరి ముదిరాజ్ అన్నారు.బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సమస్యలను అధిగమిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత

## జర్నలిస్టుల సమస్యలపై అవసర మైతే జంగ్ సైరన్



## రైతు భూమికి భరోసా భూ భారతి



- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- గతంలో రైతులే కాదు అధికారులం ఇబ్బంది పడ్డాం
- రైతుల సమస్యలు పరిష్కరించలేక పోయాం
- భూ భారతి తో రైతు భూ సమస్యలకు పరిష్కారం
- తమకు న్యాయం చేయాలంటూ తల్లి కొడుకులు ఆత్మహత్యయత్నం
- పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తానన్న జిల్లా కలెక్టర్

## మహాత్మ శ్రీ బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) సమాజంలో ని మూఢా చారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించ డానికి, కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మహాత్మా శ్రీ బసవేశ్వర,892 వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ ,సమావేశ మందిరంలో శ్రీ బసవేశ్వర

## మేడేను విజయవంతం చేయాలి

### -బిఆర్ఎస్కెవి నియోజకవర్గ అధ్యక్షుడు గౌడ్ చర్ల సత్యనారాయణ



**తుంగతుర్తి, ఏప్రిల్ 30,(ప్రజా జ్యోతి):** భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే మేడే ఉత్సవాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌడ్ చర్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్మిక సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కార్మిక, కర్షకుల హక్కుల సాధన కోసం పోరాడిన రోజు మేడే అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం గా మేడే ను రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు కర్షకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు ప్రతి గ్రామంలో హాజరై జెండాలను ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించాలని, కార్మికులకు, కర్షకులకు, అభిమానులకు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ సహకారం తో మండలంలోని భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణి జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు గడ్డం సోమేశ్, మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేశ్, జాజుగల్ల అంబేద్కర్, పోలేపాక సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థుల ప్రతిభ





**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం పాఠశాలలో 41 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా మొత్తం 41 మంది విద్యార్థులు పాస్ అయి 100% ఉత్తీర్ణత సాధించారు. 9 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు రాగా 25 మంది విద్యార్థులకు 499 నుంచి 400 కు మధ్య మార్కులు వచ్చాయి. 100% ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, వసతి గృహ సంక్షేమ అధికారి కే నాగజ్యోతి విద్యార్థులను అభినందించారు.

## పది లో ప్రతిభ చాటిన విద్యార్థులు







**చిట్యాల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి** పదవ తరగతి పరీక్షల్లో చిట్యాల మండల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఏనుగు మోహన 570,గుంటోజు సిరిచందన 567 మార్కులతో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించగా,565 మార్కులతో నేరడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కర్నాటి శృతి 3వ ర్యాంక్ సాధించింది. మండలంలో మొత్తం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి 469 మంది పరీక్షలకు హాజరుకాగా 465 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 99శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు శభాష్ అనిపించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారి ఉత్తీర్ణతకి కృషిచేసిన పాఠశాలల ఉపాధ్యాయులకు ఎంఈవో పి. సైదా నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.మండల 1,2,4 వ ర్యాంకులు సాధించిన లయోలా టెక్నో స్కూల్ విద్యార్థిని లను పాఠశాల చైర్మన్ సుందర్ రాజు,మున్సిపల్ జమీరుద్దిన్,డైరెక్టర్లు కిరణ్,వెంకన్న,శ్రవణ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# మహాత్మ శ్రీ బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** సమాజంలో ని మూఢా చారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించ డానికి, కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మహాత్మా శ్రీ బసవేశ్వర,892 వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ ,సమావేశ మందిరంలో శ్రీ బసవేశ్వర చిత్రపటానికి,పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని,బసవేశ్వరుడ ు,జగద్గురువుగా వారు,చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారుఒకరినొకరు పరస్పరం గౌరవించుకుంటూ వారు ఇచ్చిన,శాంతి సందేశం పాటిం చినట్లయితే ఉద్రిక్త వాతా వరణం ఉండదని అన్నారు. బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెల వాల్సిన అవసరం ఉందన్నారు.వారి ఆశయ సాధనకు



కృషి చేస్తూ సమాజ చైతన్యానికి పాటుప డాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ,సంక్షేమ శాఖ అధికారి యాదయ్య,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్,వివిధ కుల సంఘ నాయకులు కూర శివకుమార్, పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన గాంధీజీ విద్యా సంస్థలు

**చండూరు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని గుడిసె అమూల్య శ్రీ %ం/శీ% సత్తయ్య, కోటయ్య గూడెంనకు చెందిన అమ్మాయి 590 /600 మార్కులు సాధించి జిల్లాస్థాయి మొదటి ర్యాంకును సాధించినది. అదే విధంగా పందిరి శివప్రియారెడ్డి 579/ 600, ధార హాసిని 577/600, ఉప్పల రేణుక 575/ 600, నకిరేకంటి హన్సిక 574/ 600,ఆవుల శివాని 574 /600, తుమ్మల నేహ శ్రీ 573/600, పెండెం శృతి 572/ 600, కుంటిగొర్ల అజయ్ కుమార్ 571/600, గడిపర్తి పూజా వైష్ణవి 571/ 600 మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం నాడు గాంధీజీ విద్యా సంస్థల యందు జరిగిన అభినందన సభలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు శాలువాలతో సన్మానించి, మెమొంటోళ్లు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు 100% ఫలితాలతో అద్భుతమైనటువంటి ఫలితాలను సాధించిందని, ఈ ఫలితాల



కోసం కృషిచేసిన విద్యార్థులకు, పాధ్యాయులకు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్టేట్ ర్యాంక్ మరియు జిల్లా మొదటి ర్యాంకు సాధించినదులకుగాను గాంధీజీ విద్యాసంస్థలను చండూరు మున్సిపాలిటీ ప్రజలందరూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడ పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాలకు మార్కుల పంట

### - జిల్లా టాపర్ గా తాళ్లూరి దివ్య శ్రీ 571

**కోదాడ టౌన్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి):** పది ఫలితాల్లో కోదాడ పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన తాళ్లూరి రేఖ శ్రీ 571 మార్కులతో సూర్యాపేట జిల్లా స్థాయిలో టాపర్గా నిలిచి పాఠశాలకు వన్నె తెచ్చింది. పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గమనరహం. పాఠశాల నుండి కంపల్లి నరేందర్ 549 ఎస్ కే నహీదా 517 భరత నాయక్ 510 ప్రభు చరణ్ 506 వైష్ణవి 506 మార్కులు సాధించారు. పాఠశాలలో మొత్తం 99 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు మొత్తం ఉత్తీర్ణత శాతం 90% ఈ సందర్భంగా కోదాడ ఎంఈఓ పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం సలీం షరీఫ్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుల అధికారుల ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా టాపర్గా ఘనత సాధించామన్నారు ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత నాణ్యమైన విద్య పీఎం శ్రీ





పథకంలో పాఠశాల ఎంపికై విద్యాభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తూ నేడు 10 ఫలితాల్లో జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం పట్ల ఆయన ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విజేతలను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

# పది ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి):** కోదాడ,బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్సి 2025 పరీక్ష ఫలితాలతో శ్రీ చైతన్య రెసిడెన్షియల్ బ్రాంచ్ కి చెందిన జి. విశిష్ట 590 మార్కులతో కోదాడ పట్టణంలో ఆత్మధిక మార్కులు. సాధించింది.అలాగే యన్ హేమంత్ హర్ష,అరీన్ పట్నాయక్ 589 మార్కులు,ఆర్ భవ్య 585 మార్కులు,వి ప్రద్యున్న 584 మార్కులు.ఇ జోషిత,జి రిషిత 583 మార్కులు,పి మధురిక,పి రిత్విక రెడ్డి,శ్రీ తేజన 581 మార్కులు సాధించారు.కోదాడ శ్రీ చైతన్య విద్యా సంస్థల నుండి 560 పైన 13 మంది 575 పైన 25 మంది మార్కులు సాధించారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన పాఠశాల ఈజియం మురళీకృష్ణ అభినందించారు.ఆర్ఐ వెంక టేశ్వర్లు,ప్రినిపాల్ గోపాల స్వామి,వీరారెడ్డిగా ,డీన్స్,ఇంచార్జీలు,విద్యార్థుల తల్లిదండులు పాల్గోన్నారు.



# రైతు భూమికి భరోసా భూ భారతి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

గతంలో రైతులే కాదు అధికారులం ఇబ్బంది పడ్డాం

రైతుల సమస్యలు పరిష్కరించలేక పోయాం

భూ భారతి తో రైతు భూ సమస్యలకు పరిష్కారం

తమకు న్యాయం చేయాలంటూ తల్లి కొడుకులు ఆత్మహత్యయత్నం

పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తానన్న జిల్లా కలెక్టర్





**చింతలపాలెం ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దక్కుతుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. ధరణి లో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'భూభారతి' పథకానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఇప్పుడు భూ రికార్డులు భవిష్యత్ తరాలకు కూడా స్పష్టత కలిగేలా భూ భారతి వ్యవస్థ రూపొందించబడింది. ఏ భూమికి ఎవరి హక్కు ఉంటుందో, ఎలాంటి వివాదాలు ఉన్నాయో అన్నీ డిజిటల్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంటాయి," అని అన్నారు. గతంలో వచ్చిన పొరపాట్లను సవరించుకునే అవకాశం ఇప్పుడు అందుబాటులో ఉందని తెలిపారు. గతంలో ధరణి వల్ల భూ సమస్యలకు న్యాయం చేయలేకపోయామని, ఇప్పుడు తహశీల్దార్ స్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. దాన్ని వల్ల అధికారులు కూడా అనేక ఇబ్బంది పడ్డామని న్యాయం చేయాలని ఉన్న ధరణి వల్ల న్యాయం చేయలేకపోయామని వివరించారు. భూ భారతి ద్వారా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక దేశ్ ముఖ్, అగ్రికల్చర్ ఏడి రవీందర్ నాయక్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో భూపాల్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వేమూలూరి రంగాచారి, కలగొట్ల కోటిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, రైతులు, మహిళలు పాల్గొని తమ సందేహాలను వ్యక్తీకరించారు. ప్రత్యక్షంగా స్పందించి రికార్డులు పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు.

**భూ భారతి అవగాహన సదస్సులో ఆత్మహత్యాయత్నం**

సూర్యాపేట జిల్లా చింతల పాలెం మండలంలో భూ భారతి అవగాహన సదస్సులో తమ భూమి విషయంలో రైతు దొంగల నాగరాజు వంటి పై పెట్రోల్ పోసుకోగా, తల్లి వీరమ్మ పురుగుల మందు తీసుకొని వచ్చి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు, రైతులు అడ్డుకొని వారికి సర్ది చెప్పారు. అనంతరం ఈ ఘటనపై సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ స్పందించారు. ఇటువంటి ఇబ్బందులు రావద్దని తెలంగాణ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని. దీనివల్ల నిజమైన రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమస్యలో పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు..

# కమ్ముకున్న మబ్బులు..
# రైతు గుండెల్లో గుబులు

## వర్షం వస్తే ధాన్యం తడుస్తుందని ఆందోళన

## కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం రాశులు

**తుంగతుర్తి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో అన్నదాతల గుండెల్లో గుబులు మొదలైంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చివర్లో అకాల వర్షానికి దెబ్బతింటే పరిస్థితి ఏమిటని ఆందోళన మొదలైంది. బుధవారం ఉదయం నుంచి కమ్ముకొచ్చిన కారు మబ్బులను చూసిన రైతన్న గుండె చెదురుతోంది. వర్షం వస్తే చేతికి వచ్చిన ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోతామని ఆవేదన చెందుతున్నారు.

**రైతులే పట్టాలు తెచ్చి కప్పుతున్నారు**

మార్కెట్లలో పోసిన ధాన్యం రాశులపై కప్పడానికి ఐకెపి నిర్వాహకులు, అధికారులు సరిపోను టార్పాలిన్లు ఇవ్వకపోవడంతో రైతులు వారే పట్టాలు అద్దెకు తెచ్చి రాశులపై కప్పుకుంటున్నారు.

**వర్షం వస్తే ధాన్యం తడిసి మొలకెత్తుతుంది**

రెండు ఎకరాల వరి కోసి ధాన్యం మార్కెట్లో పోసి ఆరబెట్టా. రాశిపై టార్పాలిన్లు కప్పినప్పటికీ వర్షం కురిస్తే రాశి అడుగు నుంచి నీరు వెళ్లి అడుగు ధాన్యం ఆగమవుతుందని, రేగడి శ్రీను అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ..ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ముమ్మరం చేయాలని కోరుతున్నాడు.





# పిల్లుట్ల పిచ్చయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటు



**కోదాడ టౌన్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ తండ్రి పిల్లుట్ల పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందినారు.బుధవారం వారి పార్థివ దేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించిన టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యాన్ని నింపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంటిపులి వెంకటేష్,మాజీ కౌన్సిలర్ ఖదీర్,కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి,డేగ శ్రీధర్,రజనీకాంత్,రఘు,నాగరాజు,సంజయ్,రాంబాబు తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాలలోప్రభంజనం సృష్టించిన ప్రెసిడెన్సీ,పాఠశాల విద్యార్థులు




**భువనగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో భువనగిరి పట్టణం లోని ప్రెసిడెన్సీ స్కూల్స్,విద్యార్థులు,వంద శాతము ఫలితాలతో,జిల్లాస్థాయిలో ప్రభంజనం సృష్టించారు.యాదాద్రి జిల్లాలో సెకండ్ ర్యాంక్ తో సరాబు. సాయి నీరజ్ 577/600 పొందారు. 28విద్యార్థులు ,500మార్కులపైన,569,565,555,554 549,547,546 541,540,536 532,527 526,524, 524 523,523 521,520,519 516,516 516,515, 510, 506,500,సాధించి భువనగిరి, పట్టణంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన,ఏకైక విద్యాసంస్థ ప్రెసిడెన్సీ స్కూల్స్, అలాగే అన్ని సబ్జక్ట్స్ లో 94 ,%ూ% 1గ్రేడ్స్ సాధించి విజయకేతనంఎగురవేసిన విద్యార్థులందరికి ప్రెసిడెన్సీ స్కూల్స్ ఛైర్పర్సన్ తీగల జయలక్ష్మి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు మరియు, తల్లిదండ్రులుమాట్లాడుతూ ప్రెసిడెన్సీ స్కూల్స్, వారి విద్యా విధానం తోనే వారి విజయం సాధ్యమైనదని,అందుకు వారు ప్రెసిడెన్సీ,స్కూల్స్,యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలియచేసారు.

# పదవ తరగతి ఫలితాలలో మెరీసిన ఆణిముత్యాలు



**నాగారం ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఆణిముత్యాలు మెరిశాయి.పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నాగారం మండలం మహాత్మా రావ్ జ్యోతిరావు పూలే పాఠశాల నుండి బి నందకుమార్ 568 ఎస్ హర్షవర్ధన్ 551 బి నిశ్వంత్ 549 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి ఫణిగిరిలో పి పూజ 545 పసునూరి ఆదర్శ పాఠశాల జె శివ గణేష్ 545 జడ్పీహెచ్ఎస్ ఈటూరు మేడబోయిన ప్రశాంత్ 541 ప్రైవేట్ పాఠశాల మేరీ మదర్ నుండి సాయిశ్రీ 559 లక్ష్మీ ప్రసన్న 554 బండ గొర్ల శ్రావణి 553 మార్కులు సాధించారు. ప్రైవేట్ పాఠశాల కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నారని ఎం ఈ ఓ వాసం ప్రభాకర్ అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.



## నర్సింహులగూడెం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా జానకిరాములు.



**నాగారం ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి.** మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామం టాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా వేముల జానకిరాములు,ఉపాధ్యక్షుడిగా తరాల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ సభ్యులు తెలిపాం ు.అధ్యక్షుడు జానకిరాములు మాట్లాడుతూ ట్రాక్టర్ యూనియన్ సమస్యల పరిష్కరం కై తన వంతు శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు.నా యొక్క ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు బొల్లం వెంకన్న,చిత్తలూరి వెంకన్న,కోడ వకంటి వెంకన్న,తరాల ఆంజనేయులు,పొర్ల మహేందర్,బచ్చు శ్రీనివాస్,మెరుగు మధు,సతీష్,బాలకృష్ణ,వెంకటేష్,మల్లేష్ తదితరులు ఉన్నారు

## పేదల ఆప్తురాలు పశ్య కన్నమ్మ

### -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

### -జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



**హుజూర్ నగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** పేదల ఆప్తురాలు పశ్య కన్నమ్మ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లో మృతి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, సిపిఐ నాయకురాలు పశ్య కన్నమ్మ మృతదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ లో మహిళా వైద్యురాలి కోసం, వితంతువుల పెన్షన్ కోసం, మహిళల ఆర్థిక స్వాలంబన కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారన్నారు. మహిళలు స్వశక్తితో ఎదగాలని అరుణ అసఫ్ అలీ భవన్ లో మహిళల కోసం అనేక అంశాలు శిక్షణా తరగతులు నిర్వహిస్తూ, సర్టిఫికెట్లను అందజేస్తూ వాళ్ల స్వశక్తితో వాళ్లు బతికేలా జీవనోపాధి కల్పించేందుకు మార్గం ఏర్పాటు చేశారన్నారు. పశ్య కన్నమ్మ మరణం, సిపిఐ పార్టీకి, మహిళలకు తీరని లోటని తెలిపి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, దొంత గాని సత్యనారాయణ, మండవ వెంకటేశ్వర్లు, స్వామిగాని కృష్ణ, దొడ్డ వెంకటప్పయ్య, బొల్లు ప్రసాద్, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, సాయిబ్ బెల్లీ, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పది లో మెరిసిన లయోల కుసుమాలు

**చిట్యాల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)** పదవ తరగతి పరీక్షల్లో చిట్యాల పట్టణానికి చెందిన లయోలా స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.మండల ప్రథమ స్థానంలో ఏనుగు మోహన 570,ద్వితీయ స్థానంలో గుంటోజు సిరిచందన 567,నాలుగవ ర్యాంక్ ఉట్ల జ్యోష్ణ564 మార్కులతో





సాధించారు.మండల 1,2,4 వ ర్యాంకులు సాధించిన లయోలా టెక్నో స్కూల్ విద్యార్థిని లను పాఠశాల చైర్మన్ సుందర్ రాజు, మున్సిపల్ జమీరుద్దిన్,డైరెక్టర్లు కిరణ్,వెంకన్న,శ్రవణ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# జిల్లామంత్రులను విమర్శించే స్థాయి చిరుమర్తికి లేదు

### - జిల్లా కలెక్టర్ పై ఆరోపణలు చేయడం శోచనీయం

### - తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్



జిల్లా మంత్రులను విమర్శించే స్థాయి చిరుమర్తికి లేదని, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పై ఆరోపణలు శోషనీయమని తాజా మాజీ రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం జరిగిన భూభారతి సదస్సులో రైతులకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్ హనుమంతరావు మాట్లాడితే దానికి కూడా రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర ,జిల్లా స్థాయి అధికారులు ప్రజలలో తీసుకువెళ్లి దానిపై అవగాహన కల్పిస్తారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మీకు అది కూడా తెలియనట్లు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక కలెక్టర్ ను కాంగ్రెస్ కార్యకర్తగా అని మాట్లాడడం తమ అవివేకానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉనికి కోల్పోయి మతిభ్రమించి ఇష్టానుసారంగా దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో ప్రవేశపెట్టిన భూభారతిని రైతులు గుండెలకు హత్తుకొని సంతోష పడుతున్నారని తెలిపారు. ధరణిని నాలుగు గోడల మధ్య తప్పుల తడకగా సృష్టించి రైతులను కోర్టుల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పారని ఆమె ఆరోపించారు. రైతులకు మేలు చేస్తున్న ప్రజా ప్రభుత్వంను , జిల్లాలో చేస్తున్న మంత్రుల అభివృద్ధిని , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రతి పేద ప్రజల గడపలకు అందుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం తన స్థాయికి తగదన్నారు. ధరణిని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడింది బిఆర్ఎస్ నాయకులు కాదా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే నకిరేకల్ నియోజకవర్గం ప్రజలు ఓడగొట్టి ఇంట్లో కూర్చో పెట్టారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాలపై మరోసారి దిగజారుడు మాటలు మాట్లాడితే ప్రజలు రాజకీయంగా భూ స్తాపితం చేయడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జమీరొద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎండి రేహాన్, నాయకులు వనం చంద్రశేఖర్, రామిని రమేష్, ఎండి అక్రమ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టె సంతోష్, సాల్వేరు లింగం, ఎండి నాసర్, గొలుసుల ప్రసాద్, కేశవదాసు వెంకటేశం, అబ్రహం కుమార్, మిర్జా ఖదీర్ బేగ్, ఎండి అజర్, గురుకు శివ, ఉదయ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన న్యాయవాద కార్యవర్గం

**హుజూర్ నగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** ఇటీవల విజయం సాధించిన బార్ అసోసియేషన్ కార్యవర్గం బుధవారం కొలువుదీరింది. తొలుత ప్రొటెం స్పీకర్ గా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాస రావును ఎన్నుకొనగా ఆయన నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా సాముల రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చనగాని యాదగిరి, సంయుక్త కార్యదర్శిగా కొట్టు సురేష్, గ్రంథాలయ కార్యదర్శిగా చిత్రం విశ్వనాథం, కోశాధికారిగా ఉప్పల గోపాలకృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా ధూళిపాల శ్రీనివాసరావు, కమతం నాగార్జున, షేక్ సైదా హుస్సేన్, గొట్టె ప్రశాంత్, చిట్టిపోతుల రమేష్ లతో ప్రొటెం స్పీకర్ కాల్వ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గం సమావేశమై అదనంగా రామినేని వెంకటేష్, బానోతు శంకర్ నాయక్ లను కార్యవర్గ సభ్యులుగా, కాల్వ శ్రీనివాసరావును అధికార ప్రతినిధిగా, కోలా రమాదేవిని మహిళా ప్రతినిధిగా కార్యవర్గం లోనికి తీసుకుంటూ ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం వారి చేత అధ్యక్షులు సాముల రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా సాంస్కృతిక, క్రీడల కార్యదర్శి గొల్ల గోపి, నవీన్, కార్యవర్గ సభ్యులు బానోత్ శంకర్ నాయక్ లు అందుబాటులో లేని కారణంగా వారు ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. వారిచేత త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు అధ్యక్షులు తెలిపారు.



అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు, పుర ప్రముఖులు గజమాల, శాలువాలు, పూల దండలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అసోసియేషన్ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని అందుకు అందరూ సహకరించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.పీ.లు, ఏ.పీ.పీ. లు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలు



### - విద్యార్థులను అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నాంపల్లి,ఏప్రిల్,30(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం నాడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో నాంపల్లి మండలం గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని వరికుప్పల విగ్నేష్ %ం/శీ% నగేష్, చల్లవానికుంటకు చెందిన అబ్బాయి 549 /600 మార్కులు సాధించి మండల స్థాయి మొదటి ర్యాంకును సాధించాడు. జాల కావ్య తండ్రి వెంకన్న వెంకటాపురం చెందిన అమ్మాయి 543/600 మార్కులతో మండల రెండవ ర్యాంకు సాధించింది. అదేవిధంగా మేకల ధనలక్ష్మి 537/600, నరెడ్డి వైష్ణవి 537/600, బెల్ది వర్షిత్ 532/600, షేక్ తబసుం 531/600, అమరావరపు వరుణ్ తేజ్ 526/600, ఎం శివ 512/600 మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం నాడు గాంధీజీ విద్యా సంస్థల యందు జరిగిన అభినందన సభలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు శాలువాలతో సన్మానించి, మెమొంటోల్లు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు 100% ఫలితాలతో అద్భుతమైనటువంటి ఫలితాలను సాధించిందని, ఈ ఫలితాల కోసం కృషిచేసిన విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల మొదటి, రెండవ ర్యాంకులు సాధించినదులకు గాను గాంధీజీ విద్యాస స్థలను నాంపల్లి మండల ప్రజలందరూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సామల వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వరుడి జయంతి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి)**:సమాజంలో కుల,వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించిన అభ్యుదయ వాది,సామాజిక తత్వవేత్త లింగాయత్ విభాగానికి స్థాపక సాధువుగా,గొప్ప సంఘసంస్కర్త అని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లెం శేఖర్,గౌరవాధ్యక్షులు వల్లెం ఉమామహేశ్వరరావు అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శంకర్ విలాస్ సెంటర్ వద్ద 892 బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన చిత్రపటానికి వీరశైవ లింగాయత్ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వగురు మహాత్మ బసవేశ్వరునిగా 12 శతాబ్దంలో హిందూ కన్నడ కవిగా,తత్వవేత్తగా సమాజంలో మార్పులు తీసుకురావడానికి ఎంతో కృషి చేశాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంకురిశెట్టి పరమేష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు



సూర సోమేశ్వరి,జిల్లా ఉపాధ్యక్షురాలు తొగరు ఉప్పమ్మ,నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షుడు ఏడు కల కోటయ్య,జిల్లా మీడియా ఇంఛార్జీ బత్తుల మల్లికార్జున్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



**హుజూర్ నగర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. పాఠశాలకు చెందిన ముస్కుల చేతన 586 మార్కులతో నియోజకవర్గ టాపర్ గా నిలిచారు. మొత్తం 60 మంది విద్యార్థులకు గాను 560 కి పైగా 16 మంది, 500 కు పైగా 42 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాణాసంచ కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఉందిరా సెంటర్ నుంచి లింగగిరి రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, శ్రీనివాసరెడ్డి, ప్రియాంక, మాలకొండయ్య, రామకృష్ణారెడ్డి , సబీనా, సాయికృష్ణ, విజయ్ కుమార్, నగేష్, మదర్ సాహెబ్, రమాదేవి, సాజిదా, తేజశ్రీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# పది ఫలితాలలో ఆకాంక్ష ప్రభంజనం







**హాలియా,ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి)** స్కూల్ విద్యలో అత్యున్నత లక్ష్యంగా భావించే 2025 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ పరీక్ష ఫలితాలలో అద్భుతమైన ప్రతిభను కనబరిచారు.పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మంచి మార్కులు సాధించి మండలంలోనే కాకుండా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో ఖ్యాతిని పెంచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు పున్న హర్షిత్ 574 నియోజకవర్గ మొదటి ర్యాంకు సాధించాడు.దాస శ్రీ సాన్వి 556 మద్రి తిలక్ 555 జి.రమ్యశ్రీ 554 పి.వైష్ణవి 553 కే.తరుణి 551 యన్.లాస్య 551వై.నవ్య శ్రీ 550 మార్కుల తో మెరిశారు.28 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు.మొత్తంగా 81 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 81 మంది ఉత్తీర్ణులై 100 శాతం సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణ ప్రణాళిక బద్ధమైన బోధన అధ్యాపకుల అంకిత భావం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలోడైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఇట్టి ఫలితాలను సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

# పది ఫలితాలలో గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థుల విజయభేరి

## -విద్యార్థులను అభినందించిన చైర్మన్ తుమ్మ లూర్దు సరితమారెడ్డి

**హుజూర్ నగర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**పట్టణంలోని గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విజయ బేరి మోగించారని చైర్మన్ తుమ్మ లూర్దు సరితమారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన జయ ఆదిత్య 582,అక్షర 581,ఎస్ కె తోసిఫ్ 580 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచారు. మొత్తం 170 మంది విద్యార్థులకు గాను 570 కి పైగా 14 మంది, 500 కు పైగా 122 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు 170 మందికి గాను 170 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారన్నారు. అనంతరం మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు ప్రిన్సిపల్ రాజారెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## సత్తా చాటిన సన్ షైన్ పాఠశాల విద్యార్థులు



**చండూరు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపాలిటీ కి చెందిన సన్ షైన్ పాఠశాలలో 574 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించింది అదే విధంగా 600 మార్కులకు గాను 34 మంది విద్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ చండూరు సెంటర్ నందు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, ప్రిన్సిపల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపల్ వినయ్ కుమార్, ఉపాధ్యాయులు రవి,చాంద్ పాషా,దేవేందర్ ప్రవీణ్,లతీఫ్ పాషా, కోడి మనోజ్ మరియు రావిరాల నగేష్, వంశీ చారి,ఇరిగి రామకృష్ణ,కోమ్ము గణేష్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రియాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బుధవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపీ సెంటర్) ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండి కృష్ణ టింగిల్ కార్ వెంకటేష్ మాజీ ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి గ్రామ పెద్దలు పబ్బు యాదయ్య బీమాగోని నర్సిహిమ్మ ఎర్ర శంకరయ్య పెద్దిరెడ్డి యాదగిరి గరిసె జంగయ్య బీమాగోని రాజారాం ఉడుతల వాసుదేవ్ వంగేటి జంగారెడ్డి ఎర్ర లక్ష్మణ్ బోయిని రాజు గుగులోతు శ్రీహరి పెద్దిరెడ్డి చిన్న యాదగిరి రివెల్లి అశోక్ సంఘబంధం అధ్యక్షురాలు ఎర్ర అనిత విబికెలు శనిగరం లక్ష్మి మొగిలిపాక కవిత రైతులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం అభినందనియం

**- కేసారం కృష్ణరెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** తన తల్లి ఆవుల బుచ్చమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనియమని కేసారం కృష్ణరెడ్డి అన్నారు. మండలంలోని జగత్ పల్లి గ్రామంలో గ్రామ బూత్ అధ్యక్షుడు ఆవుల మచందర్ అమ్మ ఆవుల బుచ్చమ్మ జ్ఞాపకార్థం గ్రామములో చలివేంద్రం బుధవారం ప్రాంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసారం కృష్ణరెడ్డి బైరు వెంకటేష్ గౌడ్ అనిల్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో టంగుటూరు విద్యార్థుల జయకేతనం




**ఆలేరు, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఆలేరు మండలం టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 100% సాధించిన ఐదు స్కూళ్లలో ఒకటిగా నిలిచిన టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వంద శాతం ఫలితాలు రావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు కొడం రమాదేవి హర్షం వ్యక్తం చేశారు. బాలుర విభాగంలో జీ ప్రణయ్ 496 మొదటి స్థానంలో నిలవగా, రెండవ స్థానంలో ఎం ఉదయ్ 492 మార్కులతో, మూడో స్థానంలో వి సద్భావన 488 మార్కులు సాధించడం పట్ల ఉపాధ్యాయులు ఎం రవికుమార్, బి శ్రీనివాస్, కే వెంకటేష్, డి కుమారస్వామి, ఏం డి కాజా ఆలీ, ఎస్ జయ శ్రీ, ఏం లింగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు.

## నిడమనూరులో 9పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత






**నిడమనూరు, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**మండలంలో15 ప్రభుత్వ పాఠశాలల్లో 9 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. మహాత్మా గాంధీ బాలుర ఉన్నత పాఠశాల తిరుమలగిరి(సాగర్)జి.గణేష్ 560 మార్కులు సాధించి మండలంలోనే టాపర్ గా నిలిచాడు.అధేవిధంగా తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాయి రామ్ 547మార్కులు,నిడమనూరు బాలికల గురుకుల పాఠశాల లో ఏ.వర్షిత554మార్కులు సాధించింది.ఐదేవిధంగా ఆదర్శ పాఠశాల విద్యార్థిని బండారు పూజిత 526 మార్కులు నిలిచింది. అలాగే మండలంలోని , తుమ్మడం, ముకుందాపురం,నారమ్మగూడెం, రాజన్నగూడెం, నిడమనూరు ,తుమ్మడం బాలికల గురుకుల పాఠశాల, లిటిల్ ఏంజిల్స్,శాంతినికేతన్ ప్రైవేటు పాఠశాల లు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. మహాత్మా గాంధీ బాలుర ఉన్నత పాఠశాల తిరుమలగిరి(సాగర్ ) 98.36,ఆదర్శపాఠశాల 99, కేజీబీవీ 97శాతం,ఊట్కూరు 92.3, ఎర్రబెల్లి ,ముప్పారం 90శాతం ఫలితాలు సాదించాయని ఎంఈఓ తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో న్యూ ప్రజ్ఞా హై స్కూల్ మండల టాప్.

**-600 కు గాను 560 మార్కులు సాధించిన తూముల మున్ని మేఘన.**



**మునగల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):-**బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో న్యూ ప్రజ్ఞా హై స్కూల్ పాఠశాలకు చెందిన తూముల మున్ని మేఘన అనే విద్యార్థిని 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించి మండల వ్యాప్తంగా ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు న్యూ ప్రజ్ఞ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి తెలిపారు. గుండ్లపల్లి కీర్తి రెడ్డి 503/600,చెరుకూలి కరుణ శ్రీ 503/600,పందిరి వాగ్దేవి రెడ్డి 500/600. మార్కులు సాధించినట్లు తెలిపారు. మండల ఫస్ట్ ర్యాంకు సాధించిన మున్ని మేఘనను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మునగాల గ్రామ పెద్దలు పలువురు అభినందించారు.

## ఖనిజ సంపద దోపిడీ కోసమే

# మావోయిస్టులపై దాడులు

**-మావోయిస్టుల పేరుతో గిరిజనుల హత్యలు**

**-కేంద్రం దాడులు ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలి**

**-పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించాలి**

**-సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్**




**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి) :** ఖనిజ సంపదను దోపిడీ చేసేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం చేపట్టిందని సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. అమాయకులైన గిరిజనులను హత్య చేస్తూ వారికి మావోయిస్టుల పేరును అంటగడుతున్నారని ధ్వజమెత్తారు. బుధవారం స్థానం నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చత్తీస్గడ్, ఒరిస్సా తదితర రాష్ట్రాల్లోని ఖనిజ సంపదను పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే అక్కడ నివసిస్తున్న అమాయక గిరిజనులను హత్యలు చేస్తుందని ధ్వజమెత్తారు. పేరుకు మావోయిస్టులను ఏరి వేస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. చతిస్గడ్ రాష్ట్రంలో ని కర్రెగుట్ట ప్రాంత ం నుంచి కేంద్ర రాష్ట్ర బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులలో అవినీతి జరిగిందంటున్న ప్రభుత్వం జరిగిన అవినీతిని ప్రతిపక్షాల ముందు పెట్టాలని సూచించారు. ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన అవినీతి నివేదికలను బయట పెట్టాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాన్ గారికి సాగునీటిని అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే డబ్బులను వారి ఖాతాలో జమ చేయాలన్నారు. పొనుగోడు నియోజకవర్గం లోని శివన్న గూడెం రిజర్వాయర్ ను పూర్తిచేసి ఎత్తిపోతల ద్వారా రాచకొండ చౌటుప్పల్ సంస్థ నారాయణపురం ప్రాంతాలకు సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. మే నెల ఒకటి నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నల్లగొండ జిల్లాలో కృష్ణ గోదావరి నదులు ప్రవహిస్తున్న పూర్తిస్థాయిలో ఆ నీటిని వాడుకోవడంలో ప్రభుత్వ విఫలమయ్యాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. వెంటనే ప్రాజెక్టులను పూర్తి చేసి నల్గొండ ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి .శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, సుర్కంటి శ్రీనివాసరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, చింతకాయల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మేడే ను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



**మోతె ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):** మే 1వ తేదీన అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మోతే మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ....అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారని అన్నారు.ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 1వ తేదీన మండల వ్యాప్తంగా కార్మిక వర్గం అంతా ఐక్యంగా కదిలి మేడేను దీక్షా దినంగా జరుపుకోవాలని కార్మికుల అడ్డాల వద్ద జెండాలు ఎగరేసి గ్రామాలు, మండల కేంద్రాల లో జరిగే ర్యాలీలు సభలలో అధిక సంఖ్యలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, దోసపాటి శ్రీను, జంపాల స్వరాజ్యం, వెలుగు మధు చేగువేరా, ఎడమ పద్మ, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి...

**- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):-** మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. బుధవారం మునగాల లోని నాగార్జున రైస్ ఇండస్ట్రీస్, బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ లను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మొత్తంలో లారీలు వస్తున్నందున ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే దిగుమతి చేసుకునేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున లారీలలో ధాన్యం ఉంటే తడుస్తాయి కాబట్టి మిల్లులకు వచ్చిన ధాన్యమును గోదాములలో దిగిన చేసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మిల్లర్లకు సూచించారు.

# రాజాపేట... మండల టాపర్స్ వీరే

## - ఎస్ఎస్సి పరీక్షల్లో రాజపేటలో బాలికలదే హవా.......
## - 14 ఉన్నత పాఠశాలలో 11 స్కూళ్లలో నూరు శాతం ఉత్తీర్ణత
## - 551 మార్కులతో మండల టాపర్ గా నిలిచిన బేగంపేట శ్రావణి






**రాజాపేట, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**ఎస్ఎస్సిలో 2024 - 25 విద్యా సంవత్సరంలో రాజపేట మండలంలో బాలికలు పూర్తిగా టాపర్లుగా నిలవడంతోపాటు, 14 ఉన్నత పాఠశాలలో 11 స్కూల్లలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ఎంఈఓ చందా రమేష్ తన మార్కును చాటుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏ మండలంలో లేనివిధంగా రాజపేట మండల ఎస్ఎస్సి ఉత్తీర్ణత శాతం ప్రత్యేకంగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలు తమ సత్తా చాటుకుని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువేనని నిరూపించారు. రాజపేటలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల ఎప్పటిలాగే ఈ విద్యా సంవత్సరం కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 500 మార్కులకు పైగా అధిక సంఖ్యలో సాధించి ప్రత్యేకంగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలు 12 ఉండగా 10 పాఠశాలల్లో సోమవారం, సింగారం, పారుపల్లి, పాముకుంట, నమిల, కుర్రారం, దూది వెంకటాపురం, చల్లూరు, బొందుగుల, బేగంపేట, రాజపేట, రాజాపేట సక్సెస్ స్కూల్లలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించగా, రఘునాథపురం, రాజపేట బాలికల ఉన్నత పాఠశాలలో 90 శాతానికి పైగా ఉత్తీర్ణత పొందారు. మండల టాపర్ గా బేగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన నాళ్ళ శ్రావణి 551 మార్కులతో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలువగా, రాజపేట సక్సెస్ స్కూల్ కు చెందిన చింతల హాసిని 548 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉంది. రాజపేట మాంటిసోరి హై స్కూల్ విద్యార్థిని పెంట శృతి 547 మార్కులతో మూడో స్థానంలో ఉండగా, రఘునాథపురం గ్రామానికి చెందిన సిహెచ్ అఖిలాదేవి 537 మార్కులతో రాజపేట సక్సెస్ స్కూల్ విద్యార్థిని పి. అక్షయ 537 మార్కులతో నాలుగవ స్థానాన్ని దక్కించుకుంది. ఐదవ స్థానంలో రాజపేట మంటిస్సోరి హై స్కూల్ విద్యార్థిని ఉప్పల మనస్విని 535 మార్కులతో ఐదవ స్థానంలో నిలిచింది. వీరిని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్, అన్ని పార్టీల నాయకులు, విద్యావేత్తలు జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల కృషి ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ ఎంఈఓ చందా రమేష్ నాయకత్వం వల్లనే ఉత్తమ ఫలితాలు వచ్చాయని పలువురు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# పరీక్ష ఏదైనా మోడల్ స్కూల్, కళాశాలవిద్యార్థుల ప్రభంజనం

## - కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ఉత్తమ ఫలితాలు




**గుండాల, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)**నేటి కాలంలో తమ పిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో చదివించాలని ధోరణిలో ఉన్నారు తల్లిదండ్రులు. ఇదే అదునుగా ప్రైవేట్ స్కూళ్లు వేల, లక్షల్లో ఫీజుల రూపంలో పేద, మధ్య తరగతి తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తుంటారు. మార్కులు దేవుడెరుగు అడ్వర్టైజ్మెంట్లతో, కలర్ ఫుల్ కరపత్రాలతో హంగు ఆర్భాటాలు చేస్తుంటారు. గుండాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల తో శభాష్ అనిపించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలాగా మార్కులు సాధించారు.పరీక్ష ఏదైనా మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థుల ప్రభంజనం గుండాల మండలంలో కొనసాగుతుంది. మండల వ్యాప్తంగా తొమ్మిది ఉన్నత పాఠశాలలు విద్యార్థులకు విద్యనందిస్తుండగా, మండల వ్యాప్తంగా మార్చిలో 249 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరయ్యారు. అందులో మొదటి మూడు ర్యాంకులు మోడల్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. మోడల్ స్కూల్లో చదువుతున్న చిటుకుల శివ 557/600 మార్కులు సాధించి, మండల టాపర్ గా నిలిచాడు. రొయ్యల వెన్నెల 538 /600 మార్కులతో ద్వితీయ స్థానంలో, పొన్నగాని శ్రావ్య 530/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. పాఠశాల మొత్తంలో 99 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంతేకాకుండా ఏప్రిల్ లో వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ తరగతులు చదువుతున్న కళాశాల విద్యార్థిని ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. పరీక్ష ఏదైనా మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు . ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాము మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం


## - నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి తక్కువ ఫీజుతో అందించాలని సూచించారు .అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ నందు అందించే వైద్య సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం డాక్టర్ అనంతుల అనూష మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనుభజ్ఞులైన డాక్టర్లచే అత్యాధునిక వైద్య సౌకర్యాలతో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు తెలిపారు.అనంతరం హాస్పటల్ యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, హాస్పటల్ మేనేజ్మెంట్ డాక్టర్ అనంతుల అనూష,డాక్టర్ జీవన్,జితేందర్ రెడ్డి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మండవ శాంతి బాబు కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం.

## -ఉద్యోగ సమాఖ్య అధ్యక్షుడు అనంత లక్ష్మణ్.



**మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం కలకోవా గ్రామానికి చెందిన మండవ శాంతి బాబు గత కొద్ది కాలం క్రితం అనారోగ్య కారణంతో ఆకస్మిక మరణం చెందాడు. అంతేకాక తన భార్య కూడా అనారోగ్య కారణంతో ఎనిమిది నెలల క్రితమే మరణించడంతో వారికి ఉన్న ఏకైక కుమార్తె మండవ కార్తిక తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగలడంతో కలుకోవా గ్రామ ఉద్యోగుల సంఘం స్పందించి కార్తీక పేరున తన నాయనమ్మ గార్డియన్ గా చూపుతూ 1,50,000 ఫిక్స్ డిపాజిట్ చేసి దానికి సంబంధించిన బాండ్ పేపర్ను వారికి అందించడం జరిగిందని గ్రామ ఉద్యోగ సమాఖ్య అధ్యక్షులు అనంత లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్రి ప్రవీణ్, కోశాధికారి చిర్రా రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు పనస నరసింహారావు, గౌరవ అధ్యక్షులు బుర్రి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు మండవ విజయ, మంగమ్మ, అమరగాని సరిత, సుంకరి సురేష్, అనంత శివతేజ, సురభి శేఖర్ పాల్గొన్నారు.

# రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం.

## -తెలంగాణ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.



**మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):-**మునగాల మండల కేంద్రానికి చెందిన నారగాని రాంబాబు కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి ఇంటికి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి కుటుంబానికి తెలంగాణ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 57 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు చెందిన వల్లపు దాసు శ్రీనివాస్ గౌడ్, మండవ అంజయ్య గౌడ్, గుండు అంజయ్య గౌడ్, కొండ రాంబాబు గౌడ్, కారింగుల నాగయ్య గౌడ్, నారగాని కృష్ణ గౌడ్, గుణగంటి సుధాకర్ గౌడ్, గుడిగుంట్ల రామకృష్ణ గౌడ్ నారగానీ అంజి గౌడ్ మరియు గ్రామస్తులు నారగానీ పరుశరాములు గౌడ్, కొండ రామంజి గౌడ్, నారగాని వెంకన్న గౌడ్, ఈనాడు సైదులు, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు.




**మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):-**ప్రతి ఒక్కరూ పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు. మునగాల మండలం కోదండ రామాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని, మరియు అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని ఇలాంటి హక్కులు ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి కవిత మరియు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో జయ విజయకేతనం



**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**600కి 580కి పైగా మార్కులను సాధించిన 15 మంది విద్యార్థులుసూర్యాపేట : బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. 600 మార్కులకు గాను 580కి పైగా మార్కులను 15 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. వి.హాసిని 587, కె.శ్రేష్ట 587, ఎం.అనన్య 587, ఎం.శ్రీదేవి 587, ఎన్.దీక్షిత 587, కె.శరణ్య 586, ఎన్.లోకేష్ 585, ఏ.సాయిచర్విత 584, ఎం.శ్రీజ 584, బి.చాణక్య 583, వి.హర్షవర్ధని 583, పి.రేవంత్ రెడ్డి 580, ఎస్.మన్విత 580, ఎం.ప్రగతి 580, ఎ.వేద 580 మార్కులను సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులున్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**600కు 595 మార్కులు సాధించిన ఎస్.సాయిస్రుజనసూర్యాపేట : బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమైన మార్కులను సాధించినట్లు జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆర్.ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ టి.మురళీధర్ తెలిపారు.పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలను వారు వెల్లడించారు. ఎస్.సాయి సృజన 600 మార్కులకు గాను 595 మార్కులను సాధించి జిల్లాస్థాయిలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. బి.ప్రణవి 588 మార్కులు, జి.శ్రీజ 583, పి.హర్షిత 581, వై.ప్రజ్ఞా రెడ్డి 579, ఎస్.సాయిగోకుల్ 577, వై.శిశిర 577, ఎస్ సుదీపారెడ్డి 577, బి.కశ్యప్ రామ్ 575, ఎం సాయి రిష్విక్ 573, జి నితీశా వర్ధిని 571 మార్కులను సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను,ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు.తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## పది ఫలితాల్లో నారాయణ స్కూల్ ప్రభంజనం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో నారాయణ ఒలింపియాడ్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు నారాయణ హై స్కూల్ ఏజీఎం రమేష్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని 65 ఫీట్ రోడ్ లోని నారాయణ హై స్కూల్లో బుధవారం పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. టి, అక్షయ్600 గాను 580, కె, రిషిత 580, ఆశ్రిత లక్ష్మి 579, 570 కి పైగా ఆరుగురు, 560 కి పైగా 14 మంది, 550 కి పైగా 21 మంది, 530 కి పైగా 41 మంది, 500కు పైగా 56 మంది, సగటున 535 మార్కులు, మా స్కూల్ విద్యార్థి, విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్స్ పుష్పలత, శ్వేత,ఏడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై అవసర మైతే జంగ్ సైరన్

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే**
**అక్రెడిటేషన్ నియమ నిబంధన లు మారిస్తే చూస్తూ ఊరుకోం.....**
**మీడియా అకాడమీ చైర్మన్ సొంత జిల్లా నుంచే పోరాటం ప్రారంభిస్తాం......**
**నల్గొండ జిల్లా టియూడబ్ల్యూజె సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్**







**నల్గొండ ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్న లిస్టులు అనేకరకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలంగా ణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్-143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ని మారుతి సాగర్ ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు లు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం త్వరలో జంగ్ సైరన్ ప్రకటిస్తామని వెల్ల డించారు. నల్లగొండ జిల్లా టి యు డబ్ల్యూజే అధ్యక్షుడు గుండగోని జయశంకర్ అధ్యక్షతన బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజే జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర కోశాధికారి యోగానంద్, తేంజు, అధ్యక్ష, కార్య దర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, రమణ కుమార్, జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లతో కలిసి ప్రసంగించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య నల్లగొండ జిల్లా కేంద్రంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనే కొన సాగు తోందని, మీడియా అకాడమీ చైర్మ న్ సొంత జిల్లాలోనే ఇటువంటి పరి స్థితి నెలకొనడం బాధాకరమన్నారు. జర్నలిస్టులో ఇళ్ల స్థలాలతో పా టు ఇతరేతర ప్రధాన సమస్యల న్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎక్కడికక్కడ నిలదీత కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కాల పరిమితి విషయంతో పాటు విధివిధానాల రూపకల్పనలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. గడిచిన పది సంవత్సరాలలో మాజీ చైర్మన్ అల్లం నారాయణ నాయక త్వంలో కింది నుంచి పై స్థాయి వరకు విభాగాల వారీగా ప్రతి ఒక్క జర్నలిస్టు న్యాయం జరిగే విధంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తే అదేదో రాష్ట్రాన్ని దివాలా తీయించే కార్యక్రమం మాదిరిగా చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేయడం ప్రస్తుత అకాడమీలో ఉన్న వ్యక్తులకు సరైందికాదని సూచించారు. ఇప్పటికైనా వ్యక్తిగత రాగాద్వేషాలను వీడి జ ర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తుత అకాడమీ పెద్దలు పనిచేయాలని హితువు పలికారు.ఏది ఏమైనప్ప టికీ ఏఒక్క జర్నలిస్టుకు అక్రిడిటేషన్ విషయంలో ఎలాంటి జాప్యం కానీ అన్యాయం కానీ జరిగితే టి యుడబ్ల్యూజే చూస్తూ ఊరుకోదని,సమరశీల పోరాటాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు.

**మే 31 టిజెఎఫ్ రజతోత్సవ కు తరలిరావాలి**

తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మే 31వ తేదీన టిజెఎఫ్ రజతోత్సవ సభ హైదరాబాద్ కేంద్రంగా నిర్వ హించ తలపెట్టినట్లు మారుతి సాగర్ తెలిపారు. నల్లగొండ జిల్లా జర్నలిస్టులు ప్రతి మండలం నుంచి ఒక వాహనం చొప్పున పెద్ద ఎత్తున తరలిరావడం ద్వారా టీజేఎఫ్ రజతోత్సవ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా టీయూడబ్ల్యూజే సభ్యత పరంగా గాని, కమిటీల నిర్మాణం పరంగా గాని పటిష్టవంతంగా ఉన్నందున రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే అధికంగా నల్లగొండ జిల్లా నుంచి భారీ సంఖ్యలో జర్నలిస్టు తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని కోరారు.

**టియుడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నిక**

నల్లగొండ జిల్లా టి యూడబ్ల్యూజే జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతిసాగర్ బుధవారం ప్రకటించారు. గౌరవాధ్యక్షునిగా ఫహిమొద్దీన్, అధ్యక్షునిగా గుండగోని జయశంకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా జనార్దన్ రెడ్డి (సాక్షి), శ్రీని వాస్ (డెక్కన్ క్రానికల్), ముడె%శీ% వెంకటరెడ్డి (సివిఆర్), బుస్సా శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ), ఎ. శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి) గాలయ్య (సాక్షి), లక్ష్మీకాంత్ (ఆంధ్రజ్యోతి) ప్రధాన కార్యదర్శిగా వీరస్వామి (వార్త), ఉపప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్ (ఆంధ్రప్రభ) కార్యదర్శులుగా విజయ్ (సాక్షి), రాము(టీ న్యూస్), రామ సాయిలు(సాక్షి), దండ భాస్కర్ (టీవీ5), వేణు (సాక్షి), గురుపాదం (మన తెలంగాణ),మల్లేష్ (ఈనాడు), కార్యనిర్వహక కార్యదర్శులుగా అంజయ్య (జనంసాక్షి), మల్లే నాగిరెడ్డి (మనసాక్షి) స్పోర్ట్స్, కార్యక్రమాల అమలు కార్యదర్శిగా భాస్కర్ (పయోనీర్) కోశాధికారిగా నారాయణ(మన తెలంగాణ) కల్చరల్ కార్యదర్శిగా నర్సింహా రావు (ఇండిపెండెంట్) కార్యవర్గ సభ్యులుగా, నకిరేకంటి శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ), వి. లక్ష్మి నారాయణ (ఆంధ్రజ్యోతి),పాష (నమస్తే తెలంగాణ), శ్రీనివా స్ రెడ్డి (టీవీ5), కొండల్ (నమస్తే తెలంగాణ), ప్రసన్న కుమార్ (నమస్తే తెలంగాణ), రాజు(టీ న్యూస్), సైదులు (సాక్షి), కంబంపాటి సతీస్ (ప్రజాజ్యోతి), శంకర్ (న్యూస్ 18 ఛానల్), మీసాల నరహరి, ఎస్ కే రహీం (టీవీ 100) లను ప్రకటించారు. ఇక టి యుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా నరేందర్ (నమస్తే తె లంగాణ), సుధీర్ కుమార్ (సా క్ష్యం), అన్నబోయిన మట్టయ్య (అన్వేషి), ఫణింధర్ (వెలుగు) నియమితులయ్యారు. ఈసమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, సాల్వాది జానయ్య, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లి మల్లికార్జున్, శ్రీనివాస్ గౌడ్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున ముచర్ల విజయ్, ముచర్ల శ్రీనివాస్, మట్టయ్య, కొమ్ము గిరి, మారటి నర్సింహ, వెంకట మధు, హరి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండవ శాంతి బాబుకి ఘనమైన నివాళులు, విప్లవ జోహార్లు

**:-మల్లు నాగార్జున రెడ్డి (సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి)**



**మునగాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం కలకోవ గ్రామ సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండవ శాంతి బాబు సంతాప సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మండవ శాంతి బాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ, నివాళులర్పించారు. బుధవారం ఇటీవల అకాల మరణం చెందిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండవ శాంతి బాబు కు ఏర్పాటు చేసిన సంతాప సభ కొంపెల్లి లింగయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సంతాప సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్ర జెండా పక్షాన ప్రజా సమస్యల పైన వాటి పరిష్కారం కొరకు పేదల పక్షపాతిగా నిరంతరం కృషి చేసేవాడని, సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేస్తూ చిన్న వయసులోనే ప్రజా మన్ననలు పొందిన వ్యక్తి అని కలకోవ గ్రామంలో ఎర్రజెండాను పూర్వ వైభవం తేవడానికి కృషి చేశారన్నారు మునగాల పరగణ ప్రాంతం నాటి తెలంగాణ సాయుధ రైతంగ పోరాట పోరాసత్వాన్నికీ వారసుడుగా పనిచేస్తున్న సమయములో అకాల మరణం చెందడం సిపిఎం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు ఈ సందర్భంగా శాంతి బాబుకు విప్లవ జోహార్ లరిపిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మండవ శాంతి బాబు మరణం సిపిఎం పార్టీకే తీరనిలోటు అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు వెంకటాద్రి, వెంకట కోటమ్మ, స్టాలిన్ రెడ్డి, కృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, సతీష్, సుందరయ్య,శేఖర్ రెడ్డి, నాగరాజు, లింగయ్య, ధర్మరాజు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై బాపు జై సమ్మిదాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ




**అడ్డగూడూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండలం లోని కంచనపల్లి గ్రామంలో జై భీమ్ జై బాబు జై సమ్మిదాన్ కమిటీమండల కోఆర్డినేటర్ కన్నెబోయిన గంగరాజు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నుండి బొడ్రాయి వరకు జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ ర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, హాజరై బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన టువంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతదేశ పౌరుల పై ఉందని అన్నారు. రాజ్యాంగం గురించి ప్రతి పాఠశాలలో బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, మాజీ సర్పంచ్ కుక్కునూరు విష్ణువర్ధన్ రెడ్డి,మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిత్తలూరు సోమన్న,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుచెరుకు వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు,చెడే మహేందర్, చెడే అంబేద్కర్ రాజశేఖర్ రెడ్డి, మందుల సోమన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## పదవి కన్నా అందించిన సేవలే ముఖ్యం:అదనపు కలెక్టర్ రాజ్ కుమార్



**నల్గొండ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రభుత్వ సర్వీస్ లో పదవి ముఖ్యం కాదని,అందించిన సేవలే ముఖ్యం స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్ అన్నారు. సమాచార శాఖలో 32 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించి బుధవారం నల్గొండ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పదవి విరమణ చేసిన ఆఫీస్ సభార్డినేట్ కొండమ్మ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొండమ్మ ఆఫీస్ సబార్డినెట్ అయినప్పటికీ ఆమె అందించిన సేవలు మరువలేనివని, ముఖ్యంగా నిత్యం పనులతో బిజిగా ఉండే సమాచార శాఖలో సమర్థవంతంగా పనిచేసే అధికారుల మన్ననలను పొంది పదవి విరమణ పొందడం సంతోషకరమైన విషయం అని అన్నారు.పదవి విరమణ తర్వాత ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్ యాదన్న, కార్యాలయ సిబ్బంది సహదేవ్, రేణుక, పర్వీన్ తోపాటు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందిన స్పెషల్ కలెక్టర్ నటరాజ్

**– జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




నల్గొండ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి): రెవెన్యూ శాఖలో పలు హోదాలలో సేవలందించి మంచి అధికారిగా గుర్తింపు పొందిన ప్రత్యేక కలెక్టర్ నటరాజ్ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం పదవి విరమణ పొందిన స్పెషల్ కలెక్టర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించగా, ఆ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతి థిగా హాజరై స్పెషల్ కలెక్టర్ ను శాలువా, బొకే, జ్ఞాపికలతో బహూకరి ంచి మాట్లాడుతూ నటరాజ్ ఒక సిన్సియర్ వర్కర్ ఉప ఎన్నికల అధికారిగా మంచి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, స్పెషల్ కలెక్టర్ నటరాజు కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సిలోయం వర్షిప్ సెంటర్ వార్షికోత్సవ వేడుకలు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ సమీపంలోని సిలోయం వర్షిప్ సెంటర్ చర్చ్ 28వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా ముగిశాయి.సిలోయం వర్షిప్ సెంటర్ పాస్టర్ బ్రదర్ సిల్వి కొత్తపల్లి ఆధ్వర్యంలో ఏప్రిల్ 23వ తేదీన ప్రారంభమైన ఈ వార్షికోత్సవ వేడుకలు వారం రోజులు పాటు కొనసాగి ఏప్రిల్ 29న ఘనంగా ముగిశాయి.ప్రతి రోజు ప్రత్యేక ఆహ్వానితుల ద్వారా ప్రార్థనలు చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఏసుక్రీస్తు ప్రభువు జీవనం అదర్శనీయమని, బోధనలు ఆచరణీయమని అన్నారు. సర్వ మానవాళి శ్రేయస్సును ఏసు క్రీస్తు ప్రభువు కోరుకున్నారని అన్నారు.వార్షికోత్సవ వేడుకలకు పాస్టర్ బజరాజ్, అపో ఎం.మాథ్యూస్, పాస్టర్ చార్లెస్ పి.జాకబ్,బిషప్ సామ్యేల్ ఫిన్ని, పాస్టర్ బెంజిమెన్ శాస్త్రి,బిషప్ పి.నటరాజన్ లాజరస్, పాస్టర్ టైటస్ బాబు,పాస్టర్లు సురేష్ ఫిలియో, ప్రభు భూషణ్, కె.వినయ్ దీప్,ఫిలో మోన్,అర్చనా రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ వేడుకల్లో సిలోయం వర్షిప్ సెంటర్ పాస్టర్ బ్రదర్ సిల్వి కొత్తపల్లి, సేవకులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో జి ఆర్ వివేక వాణి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి)**:బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నునావత్ మల్లీశ్వరి 600కు గాను558మార్కులు, ఎండి సమీరానాజ్ 551, మెహ్రూన్ మీర్జా 530, జి, సాన్విక 529, కె, వైష్ణవి 528, జె, గౌతమి 518, సిహెచ్, కీర్తి 514, పి, ప్రణయ్ 507, టి శ్రీనివాసరావు 507,జె, శ్రీకాంత్ 506 మార్కులను సాధించినట్లు జి ఆర్ వివేక వాణి హై స్కూల్ కరస్పాండెంట్ సంతోష్ శర్మ బుధవారం తెలిపారు.మొత్తం 27 మంది విద్యార్థులలో పదిమంది 500 మార్కులకు పైగా,11 మంది 400 మార్కులకు పైగా,అత్యుత్త ప్రతిభను కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులను ఉపాధ్యాయ ంలు,విద్యార్థుల,తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు



**చింతలపాలెం, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** చింతలపాలెం మండలానికి చెందిన విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లోనే చదువుతూ అత్యుత్తమ మార్కులతో జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దొండపాడు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న ఎం. శ్రీలక్ష్మి 547 మార్కులు సాధించి ప్రభుత్వం నడుపుతున్న పాఠశాలల ప్రతిష్ఠను నిలబెట్టింది. ఇక అదే గ్రామంలోని శ్రీ విష్ణు విద్యానికేతన్‌లో చదువుతున్న ఆర్. చంద్రిక 575 మార్కులతో మండల స్థాయిలో అగ్రస్థానంలో నిలవగా, కే. సింధుప్రియ 570 మార్కులతో మంచి ప్రతిభ కనబరిచింది. కొత్తగూడెంకు చెందిన రామ్ చరణ్ సీత మెమోరియల్ హై స్కూల్‌లో 552 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించగలరన్న విశ్వాసాన్ని ఈ ఫలితాలు కలిగిస్తున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి




**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని శ్రీనివాస పంక్షన్ హాల్ నందు మండల కేంద్రానికి చెందిన చవ్వా నాసర్ రెడ్డి కూతురు వెంకట శ్రీ హర్ష రెడ్డి, బోయ గూడెం గ్రామానికి చెందిన నెమలి పెద్దిరెడ్డి కుమారుడు శశిపాల్ రెడ్డి గార్ల వివాహ మహోత్సవానికి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట తెలంగాణ ఉద్యమ నాయకులు,(అసిస్టెంట్ ప్రొఫెసర్, పాలమూరు యునివర్సిటీ) చవ్వా వెంకట్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ గాయకులు, రచయిత, అందెశ్రీ, తాజా మాజీ యం.పి.పి భగవాన్ నాయక్, మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బీవీ రమణ రాజు, కొత్తపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, శాగం పెద్దిరెడ్డి, కాంసాని సాంబశివరెడ్డి, తిరుమలగిరి శ్రీరామాలయ చైర్మన్ శాగం నాగిరెడ్డి, శాగం రాఘవ రెడ్డి, జున్న వెంకటేశ్వర రెడ్డి, బోయగూడెం గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడు కూన్ రెడ్డి లింగారెడ్డి, మన్మధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి ఫలితాలలో ప్రతిభ కనబర్చిన క్రిష్ణవేణి విద్యార్థులు.

**రామన్నపేట ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** ఎస్ ఎస్ సి 2025 పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి తెలిపారు. పరీక్షలకు 30 మంది విద్యార్థులు హాజరుకాగా 30 మంది విద్యార్థులు పాసై నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. వి. వెంకటరమణ 549/600 మార్కులతో ప్రథమ స్థానంలో, జీ. హేమశ్రీ 545/600 మార్కులతో ద్వితీయ స్థానంలో, పి.ఆదిత్య 541/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు వారు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.



# పకడ్బందీగా నీట్ పరీక్ష నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- మే 4 న నీట్ యుజి-2025 ప్రవేశ పరీక్ష**

**- నీట్ ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి**

**- నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను తప్పకుండా పాటించాలి**



**నల్గొండ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మే 4న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్)అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై బుధవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలన్నారు. నీట్ - 2025 ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, జిల్లాలో 2048 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్ష రాయనున్నారని, ఇందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రంలో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నాలుగు పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చేయవలసిన, చేయకూడని పనులపై జిల్లా కలెక్టర్ స్పష్టంగా వివరంగా ఈ క్రింది విధంగా తెలియజేశారు. నీట్ ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1.30 తర్వాత ఎవరిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. అభ్యర్థులు అడ్మిట్ కార్డులో ఉన్న సూచనలు అన్నింటిని తు.చ తప్పకుండా పాటించాలి, ముఖ్యంగా అభ్యర్థులు ఆభరణాలు, భారీ దుస్తులు, బూట్లు ధరించి పరీక్ష కేంద్రం లోకి రాకూడదు. అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో ఒకటి అలాగే, 4 ఐ 6 పోస్ట్ కార్డు సైజు కలర్ ఫోటోతో రావాలి, గుర్తింపు కోసం డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ లేదాకళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా ఇతర ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలి, పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదు. జామెట్రిక్ బాక్సులు, మొబైల్ ఫోన్, బ్లూటూత్, వాలెట్, రిస్ట్ వాచ్, కెమెరా, బెల్టు, గూగుల్స్, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, లాగ్ టేబుల్, క్యాలిక్యులేటర్లు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదు, పెన్ను పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగుతుంది. నీట్ పరీక్ష పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్ష నిర్వహించే రోజు పరీక్ష కేంద్రాల పరిధిలో పూర్తి బందోబస్తుండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాల తో పాటు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని, నీట్ పరీక్ష కోసం ప్రత్యేకించి వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆమె ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడ ఎలాంటి తప్పు జరగకుండా పరీక్షలను సీరియస్ గా తీసుకొని నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందే వెళ్లి చూసుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డులో లొకేషన్ తో సహా ముద్రించడం జరుగుతుందని, అందువల్ల అభ్యర్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకుని పరీక్షలను సవ్యంగా రాయాలని తెలిపారు. నీట్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1442 ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, నీట్ పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమ పథకాలు

**కష్టపడి పని చేసే కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తాం**

**మక్తల్ ఎమ్మెల్యే, జిల్లా పరిశీలకులు వాకటి శ్రీహరి ముదిరాజ్**

**పార్టీ కోసం పనిచేసే వారికే ఛాన్స్**

**ఎమ్మెల్సీ శంకర్ నాయక్**




**నల్గొండ ఏప్రిల్ 30(** : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేద ప్రజల సంక్షేమం, ప్రజల అవసరాలను గుర్తించి ముందుకెళ్తుందని మక్తల్ ఎమ్మెల్యే, జిల్లా పరిశీలకులు వాకటి శ్రీహరి ముదిరాజ్ అన్నారు.బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సమస్యలను అధిగమిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యపడుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది సామాన్యులకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. పార్టీ లేనిదే ప్రభుత్వం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు నిరంతరం కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. వారందరికీ సముచితస్థానం కల్పించాల్సిన బాధ్యత పార్టీ పెద్దలపై ఉందని అన్నారు. రాబోయే ఎన్నికలలో వారికి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. కార్యకర్తల సమస్యలను కూడా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. గత పదిహేనుగా అధికారం లేకున్నా పార్టీ కోసం ఎంతోమంది కష్టపడి పనిచేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తమకు న్యాయం జరగడంలేదని కొంతమంది పార్టీ శ్రేణులు నిరూత్సాహంలో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడనిదే ఎవరు గెలవరని అన్నారు. నిరంతరం పార్టీ కోసం కష్టపడిన పని చేసిన వారికి తప్పనిసరిగా న్యాయం జరుగుతుందని అన్నారు. నా జీవితం ఉన్నంతవరకు పార్టీ కార్యకర్త సేవలను మర్చిపోనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు అంచలంచలుగా ఎదుగుతారని పేర్కొన్నారు.సమయానం పాటిస్తే త్వరలోనే వారికి మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ఎవరు అధైర్యం దవద్దని సూచించారు. **పార్టీ కోసం పనిచేసే వారికి అవకాశాలుఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

పార్టీ కోసం పనిచేసే వారికే రానున్న ఎన్నికలలో, ఇతర పదవులలో అవకాశాలు లభిస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ, శంకర్ నాయక్ అన్నారు. కార్యక్రమాలు జరిగినప్పుడు ఫోటోలకు ఫోజులు ఇచ్చే నాయకులు అవసరం లేదని, వారి స్థానంలో త్వరలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని అన్నారు. పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ పటిష్టత దేయంగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పి పేదలను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సన్న బియ్యం పథకం ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇకనైనా పార్టీ శ్రేణులు పార్టీ పటిష్టత కోసం నిబద్ధతగా పనిచేయాలని కోరారు. మరో పరిశీలకుడు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం జెండా మోసిన కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు జూకూరి రమేష్, అంకతి సత్యం, మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, పలువురు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## లైట్లు ఆర్పి వేసి నిరసన తెలిపిన మైనార్టీ నాయకులు

**పార్లమెంట్ లో వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకునేదాకా ఉద్యమం ఆగదు**

**వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్**



**భువనగిరి,ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** పార్లమెంట్లో వక్ఫ్ సవరణ బిల్లును అక్రమంగా ప్రవేశ పెట్టినందుకు, నిరసనగా ఆల్ ఇండియా,ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరి పట్టణం లోని ప్రధాన,కూడలి లో ఉన్న ప్రిన్స్ హెూటల్ లో మరియు ఇండ్లలోఅలాగే ఇస్లాంపూరా మరియు వివిధ మసీదులలో లైట్ లను,ఆర్పివేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,మరియు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ,ప్రవేశపెట్టిన వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లును వెంటనే రద్దు చేయాలని బుధవారం ,ఆలిండియా పర్సనల్ లో బోర్డు ఇచ్చిన పిలుపు మేరకు లైట్లను ఆర్పివేసే కార్యక్రమం బత్తి గుల్ లో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియ్ు జేయడం జరిగింది.వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు నల్ల చట్టం వెనుకకు తీసుకునే వరకు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమం, కొనసాగుతూనే ఉంటా యని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో, వక్ఫ్ ప్రొటక్షన్ కమిటీ యాదాద్రి భువన గిరి జిల్లా అధ్యక్షులు,ఎండీ ఇంతియాజ్ టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన, కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ.ఫైజ్ చిస్తీ ఎండీ సిరాజ్,సయ్యద్ ఆమెర్,ప్రిన్స్ హెూటల్ అధినేత ఎండీ అదీబొద్దీన్ ,మేనేజర్,ఎండీ ఇమాదొద్దీన్ ఎండీ రాశేద్,ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నార ు.

## బొక్కమంతులపహాడ్ లో పౌరహక్కులపై సదస్సు




**నిడమనూరు, ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**బొక్కమంతలపాడు గ్రామంలో బుధవారం పౌరహక్కులపై సదస్సునిర్వహించారు. ఈ సందర్భంగా నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతూ పౌరుల హక్కులు, ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలన్నారు. రెవెన్యూ పరంగా గ్రామంలో భూ సమస్యలు, సాగు వివాదాల గురించి, మెరుగైన జీవన విధానం గురించి వివరించారు. పోలీస్ చట్టాల గురించి ఎస్ ఐ ఉప్పు సురేష్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐసందీప్, గ్రామస్థులు మల్లారెడ్డి, వెంకన్న, తదితరులు, పాల్గొన్నారు.

## మే డే ను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదా రావు**



**మునగాల ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి):**-నేడు (మే నెల ఒకటో తారీఖున )జరిగే ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే ను) విజయవంతం చేయాలని మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదారవు కోరారు. మునగాల పెట్రోల్ బంక్ సమీపంలోని నాగార్జున వాటర్ ప్లాంట్ దగ్గర ఐ ఎన్ టి యు సి ( మోటార్ వర్కర్స్ యూనియన్) జెండా ఆవిష్కరణ అక్కడి నుంచి నుంచి ర్యాలీగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర ఐ ఎన్ టి యు సి జెండా ఆవిష్కరణ కార్యక్రమ నికి కార్మిక సంఘాలు మరియు ఐ యన్ టి యు సి అనుబంధ సంఘాల కార్మికులు మేడే ఉత్సవాలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరనీ మనవి.